సీమ వార్త
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 4
మంగళవారం 10 మార్చి 2026


# గర్భిణీలకు... అన్నప్రసాద పౌష్టికాహారం.

.... మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి చేతులమీదుగా పంపిణీ.

.... సత్య సాయి మహిళా సేవాదళ్ జిల్లా కోఆర్డినేటర్ ... విజయలక్ష్మి వెంకట శివారెడ్డి దంపతులచే అన్నదానం.





**గోరంట్ల మార్చి 9 సీమ వార్త.:** గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి నెల 9వ తేదీన నిర్వహించే నారాయణ సేవ కార్యక్రమం ఈ నెల కూడా భక్తి భావంతో నిర్వహించబడింది. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే గర్భిణీ మహిళలకు అన్నప్రసాదం అందించడం ఈ సేవా కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ విద్యాధరణి ముఖ్య అతిథిగా హాజరై గర్భిణీ మహిళలకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, నర్సులు, ఆశా వర్కర్లు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సేవా కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి జిల్లా మహిమ కోఆర్డినేటర్ డాక్టర్ విజయ వెంకట శివారెడ్డి , గోరంట్ల సమతా కన్వీనర్ సుబ్బరాయుడు, ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సభ్యులు సునీత , రత్నమ్మ , ధావి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, గర్భిణీ మహిళలకు సేవ చేయడం ద్వారా సమాజానికి సహాయం చేయడం తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వారికి కొంత ఉపశమనం కలిగించగలగడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్, డాక్టర్ ఉష,తేజస్విని, సేవాదళ్ సభ్యులు సుబ్బరాయుడు, సునీత, రత్నమ్మ, దేవి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన సభ్యత్వం బాధ్యతకు నిదర్శనం.

.....పౌరులుగా ప్రతి ఒక్కరూ ఉన్నతంగా ఆలోచించాలి.

....భావితరాల భవిష్యత్తుకు జనసేన బలమైన మూలం వేస్తుంది.

....జనసేన నాయకులు కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో జనసేన ఉద్యమి సభ్యత నమోదు కేంద్రం నిర్వహణ.

....ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షులు, టీ.సి.వరుణ్ , నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ అంకె ఈశ్వరయ్య , జనసేన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి









అనంతపురం మార్చి 9 సీమ వార్త.

జనసేన సభ్యత్వం మన బాధ్యతకు నిదర్శనమని, పౌరులుగా ప్రతి ఒక్కరూ ఉన్నతంగా ఆలోచించి భావితరాల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని జనసేన సభ్యత్వం తీసుకోవాలని ఉమ్మడి జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం అనంతపురం జిల్లా కేంద్రంలో స్థానిక నేతలతో కలిసి పెద్ద ఎత్తున సభ్యత్వ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ ... క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ శ్రేణులను మామేకం చేస్తూ పండ్ల వ్యాపారులు చిరు వ్యాపారులతో నేరుగా మాట్లాడి స్వచ్ఛందంగా సభ్యత్వం నమోదు చేయించిన శ్రీ టి.సి.వరుణ్.కేవలం సభ్యత్వం మాత్రమే కాదు నీ భవిష్యత్తుకు ఒక భరోసా...మీ కుటుంబానికి ఒక అండ అని పేర్కొన్నారు.జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి బిపవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలలోకి తీసుకెళ్దాం అని పిలుపునిచ్చారు.అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులైన ఔత్సాహితులకు పార్టీ సభ్యత్వం ఇద్దాం. అంటూ పిలుపునిచ్చారు. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలుగా సభ్యత్వ నమోదును జయప్రదం చేద్దామని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన జనసేన జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, నాయకులు, వీరమహిళలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి బూత్ శిక్షణ కార్యక్రమానికి హాజరైన బూత్ మేనేజర్లు



**మడకశిర మార్చి 9 సీమ వార్త:** వైఎస్ఆర్సిపి భూ శిక్షణ కార్యక్రమానికి హాజరైన నియోజకవర్గంలో బూత్ ఇన్చార్జులు. వైఎస్ఆర్సిపి అధ్యక్షులు జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో సోమవారం నియోజకవర్గాల వైఎస్ఆర్సిపి బూత్ మేనేజర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది .ఈ శిక్షణ కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గం బూత్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున హాజరయ్యారు.గ్రామస్థాయిలో పార్టీ మరింత బలోపేతం చేయాలని సూచించారు అదేవిధంగా చంద్రబాబుప్రభుత్వ వైఫల్యాలనువిస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు.పార్టీ బలోపేతానికి బూత్ కమిటీ సభ్యులు కీలక మన్నారు.

## రాజస్థాన్ గడ్డపై.... భాను రాయల్ కు ఆదిత్య బిర్లా అవార్డు.

.... బిజినెస్ లో గోరంట్లలో బెస్ట్... జైపూర్ లో అవార్డు ప్రధానం.




**గోరంట్ల మార్చి 9 సీమ వార్త:** గోరంట్ల పట్టణంలోని ప్రజుక్తి పెయింట్స్ ప్రొప్రైటర్ భాను ప్రకాష్ రాయల్ కు ఆదిత్య బిర్లా కంపెనీ ఉత్తమ బిజినెస్ అవార్డును అందజేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ పట్టణంలో 2026 సంవత్సరం ఆదిత్య బిర్లా నిర్వహించిన నేషనల్ బిజినెస్ ప్రోగ్రాం అవార్డ ప్రధానం కార్యక్రమంలో గోరంట్ల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ప్రజుక్తి పెయింట్స్ ప్రొప్రైటర్ భాను ప్రకాష్ రాయల్ బిజినెస్ అవార్డును అందుకున్నట్లు తెలిపారు.

# మహిళా ద్రోహి జగన్..!!



....రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఫైర్.

..... వైసీపీ హయాంలో మహిళల పట్ల ఎన్నో దాష్టీకాలు.

..... నిండు సభలో తల్లిలాంటి భువనేశ్వరిని దూషించారు.

.....తల్లిని, చెల్లిని గౌరవించని వ్యక్తివి నువ్వు.

.... చంద్రబాబును విమర్శించే అర్హత నీకు లేదు...జగన్ పై మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం.

.....వైసీపీ ప్రభుత్వం బస్సు ఛార్జీలు పెంచి భారం పెంచితే.

....మేము మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించి వెన్నుదన్నుగా నిలిచాం.

.....ఆ 5 ఏళ్లలో రాయలసీమలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా నిర్మించలేదు.

....ఆ ప్రాంత చెరువుల్లో నీటిని కూడా నింపలేని జగన్.

.....సీమను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న సీఎం చంద్రబాబు : మంత్రి సవిత

పెనుకొండ మార్చి 9 సీమ వార్త.

కూటమి ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలతో పాటు స్థానికంగా పరిశ్రమల ఏర్పాటుతో కళ్లెదుటే బిడ్డలు ఉద్యోగాలు చేసుకుంటుంటే ఆ తల్లుల్లో ఆనందం వ్యక్తమవుతోంది... మహిళలను సీఎం చంద్రబాబు పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నారు. అయిదేళ్లలో జగన్ బస్సు ఛార్జీలు పెంచితే, మేం ఫ్రీ బస్ సౌకర్యం కల్పించి మహిళలకు అండగా నిలిచాం... సీఎం చంద్రబాబు మహిళా పక్షపాతి... ఆయనను విమర్శించే అర్హతే నీకు లేదు... నువ్వు మహిళా ద్రోహి' అని జగన్ పై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అని విరుచుకుపడ్డారు. సొంత తల్లిని, చెల్లిని గౌరవించని వ్యక్తి రాష్ట్రంలో ఇతర మహిళలను ఉద్ధరిస్తారని ఎవరూ భావించడలేదని జగన్ నుద్దేశించి విమర్శించారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళా సాధికారత గురించి ఆలోచించింది మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీర అంబేద్కర్, అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబేనని అన్నారు. మహిళలను అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉంచాలన్నది సీఎం చంద్రబాబు సంకల్పమన్నారు. దీపం పథకం ద్వారా ఏడాదికి ఉచిత మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రతి ఇంటి నుంచి మహిళను పారిశ్రామిక వేత్తగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో, ఎంఎస్ఎంఈ పార్కుల్లో అవకాశమిస్తున్నారని అన్నారు.

**తల్లిని, చెల్లిని గౌరవించని జగన్...**

సీఎం చంద్రబాబునుద్దేశించి జగన్ విమర్శించడంపై మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. దేవాలయం లాంటి శాసనసభలో తల్లిలాంటి భువనేశ్వరిని జగన్, ఆయన బ్యాచ్ అవమానించిందన్నారు. సొంత చెల్లికి, తల్లికి కూడా న్యాయం చేయలేని వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. బాబాయ్ కూతురైన మరో చెల్లి న్యాయం చేయాలని అడిగినా పట్టించుకోకుండా కోర్టులు చుట్టూ తిప్పుతున్న ప్రబుద్ధుడు అని ఆగ్రహం వ్యక్తంచేశారు. తాడేపల్లి, పులివెందులలో మహిళలపై జరిగిన అత్యాచారాలను, దారుణాలను ప్రజలంతా చూశారన్నారు. రాజధాని అమరావతి ప్రాంత మహిళల పట్ల జగన్ ఏవిధంగా ప్రవర్తించాడో ఎవరూ మరిచిపోలేదన్నారు. ప్రశ్నించిన మహిళలపై కేసులు పెట్టి వేధించిన చరిత్ర ఆయనదన్నారు. - మిగతా5లో

# ఆడపిల్లలు అదృష్ట లక్ష్మిలు..!!

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- మహిళల పక్షపాతి సీఎం చంద్రబాబు
- ప్రతి ఇంటి నుంచి ఓ మహిళా పారిశ్రామిక వేత్త
- ఇదే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- సమస్యలన్నీ పరిష్కరిస్తాం : మంత్రి సవిత భరోసా
- మడకశిరలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



మడకశిర మార్చి 9 సీమ వార్త.

'ఆడపిల్లలు ఈడ పిల్లలు కాదు... ఆడ పిల్లలని తల్లిదండ్రులు భావించొద్దు.. ఆడపిల్లలు అదృష్ట లక్ష్మిలు... ఇంటిని, సమాజాన్ని చక్కదిద్దడంలో మహిళలే కీలకం. అందుకే, సీఎం చంద్రబాబునాయుడు అన్నింటా మహిళలకు అగ్రతాంబూలం వేస్తున్నారు. ప్రతి కుటుంబం నుంచి మహిళను పారిశ్రామిక వేత్తగా తీర్చిదిద్దేలా ప్రణాళికులు అమలు చేస్తున్నారు...' అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత తెలిపారు. అంగన్వాడీల ఉద్యోగుల సమస్యలపై సీఎం చంద్రబాబుకు పూర్తి అవగాహన ఉందని, వారి సమస్యలన్నింటినీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తారని భరోసా ఇచ్చారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిర నియోజక వర్గంలో సోమవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామితో పాటు మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. టీడీపీ ప్రభుత్వాలు ఆది నుంచి మహిళా అభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిస్తూ వస్తున్నాయన్నారు. - మిగతా5లో

# ప్రభుత్వ ఆధీనంలో దేవాలయాలు ఉండరాదు

**- జయకృష్ణ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ కుల్లాయప్ప యాదవ్**

**ధర్మవరం రూరల్ మార్చి 9 (సీమవార్త):** మా సమస్యలు పరిష్కారం అయ్యేలా ప్రభుత్వం చొరవ చూపాలని, అంతవరకు రిలే నిరాహార దీక్షలు ఆపము అని, దేవాలయాలు ప్రభుత్వ ఆధీనంలో ఉండరాదని జయకృష్ణ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ వివేక్ కుల్లాయప్ప యాదవ్ తెలిపారు.గత పది రోజులుగా దీక్షలు చేస్తున్న వీరికి విశేష స్పందన రావడం జరిగింది ఈ సందర్భంగా వారు తాసిల్దార్ కార్యాలయ ముందు రిలే నిరాహార దీక్షా 11వ రోజుకు చేరుకుంది. నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ ఆనాటి నుండి ఈనాటి వరకు హిందూ దేవాలయాలలో జరుగుతున్న అన్యాయాలు, పరిష్కరించని సమస్యలపై హిందూ సమ్మేళనా కమిటీ పోరాటం చేస్తుందని తెలిపారు.

గత కొన్ని సంవత్సరాలుగా తాము హిందూ ధర్మం కాపాడడం కోసం అనేక పోరాటాలు సల్పడం జరిగిందని, సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఈ నిరాహార దీక్షల చేస్తున్నామని తెలిపారు. దేవాలయాలను ప్రభుత్వ ఆధీనం నుండి తొలగించాలని, స్వతంత్ర హిందూ సనాతన బోర్డు ఏర్పాటు చేయాలని, విద్యా సంస్థలలో హిందూ ధర్మ బోధన అనుమతించాలని, దేవాలయ మాన్యాలు ఆక్రమణలు తొలగించాలని, హిందూ మైనారిటీ విద్యాసంస్థలు ఏర్పాటుకు అనుమతించాలని, పూజారులకు 15వేల రూపాయలు నెలసరి వేతనం ఇవ్వాలని, పల్లెటూరు లలో ప్రజల ప్రాణాలు కాపాడడానికి పల్లెటూరు హాస్పిటల్ లో 24 గంటల పాటు ఎంపీపీ ఎస్ డాక్టర్ అందుబాటులో ఉండాలని, ప్రతి పీహెచ్సీ లో ముగ్గురు ఎంపీపీ ఎస్ డాక్టర్లను ప్రభుత్వం వెంటనే నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ దీక్షలో పట్టణంలోని వివిధ ఆలయముల పూజారులు పాల్గొన్నారు. అందులో రామాంజనేయులు, రామన్న, లక్ష్మీ నరసింహ, దారా పోతలయ్య, బాల గుండ్ల నాగమ్మ, గుండ్ల నాగమ్మ, రామగోని ప్రసాద్, బత్తల లక్ష్మీదేవి, మనోహర్, పూజారి తిమ్మన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ వినియోగదారుల హక్కుల రక్షణ దినోత్సవంను విజయవంతం చేయండి

**- రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైక్య చైర్మన్ సురేష్ కుమార్.**

**ధర్మవరం రూరల్ మార్చి 9 (సీమవార్త):** మార్చి 15న నిర్వహించే ప్రపంచ వినియోగదారుల హక్కుల రక్షణ దినోత్సవం విజయవంతం చేయాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైక్య చైర్మన్ సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎన్జీవో హోమ్ లో విలేకరులతో మాట్లాడుతూ వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచడమే మా లక్ష్యము అని తెలిపారు. ప్రతిరోజు ఉపయోగించే అనేక ఉత్పత్తులు మన ఆరోగ్యం భద్రత ఆర్థిక పరిస్థితులపై నేరుగా ప్రభావం చూపబడుతున్నాయని తెలిపారు. ఈ పరిణామాల మధ్య వినియోగదారుడు ఎన్నో అవకాశాలను పొందుతున్నప్పటికీ అదే సమయంలో కొన్ని ప్రమాదాలతో పాటు మోసపూరిత చర్యలు కూడా పెరుగుతున్నాయని వారు గుర్తు చేశారు. అందుకే నాణ్యమైన ఉత్పత్తులను పొందే హక్కు అత్యంత ముఖ్యమైనదని, సురక్షిత ఉత్పత్తులు అంటే వినియోగదారుల ఆరోగ్యానికి ప్రాణాలకు హాని కలిగించని ఉత్పత్తులు మనము కొనుగోలు చేయాలని తెలిపారు. ఒక ఉత్పత్తి తయారీ నుంచి విక్రయము వరకు ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు భద్రతా నియమాలు కచ్చితంగా పాటించాలని తెలిపారు. వినియోగదారుల సంరక్షణ చట్టం అమలులో ఉందని ఈ చట్టం ద్వారా అన్యాయాలపై ఫిర్యాదు చేస్తే న్యాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ చట్టాలను వినియోగదారులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని తెలిపారు. అంతేకాకుండా వినియోగదారులు నమ్మకమైన వెబ్సైట్లు లేదా సంస్థల ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలని తెలిపారు. ప్రతి కొనుగోలుకు తప్పనిసరిగా రసీదు తీసుకోవడం చాలా అవసరమని వారు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల వరకు ప్రజలకు అవగాహన కల్పించడమే మా ప్రధాన లక్ష్యము అని తెలిపారు. అనంతరం చైర్మన్ సురేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్ నాయక్, సివిల్ సప్లై డిటి డిప్యూటీ తాసిల్దార్ రమణ, కన్స్యూమర్స్ జిల్లా వైస్ చైర్మన్ పోలా ప్రభాకర్, రాష్ట్ర హానర్ బుల్ అధ్యక్షులు ధర్మవరం వినియోగదారుల సంఘం కుల్లాయప్ప, సభ్యులు నారాయణమ్మ, ప్రెసిడెంట్ గోవింద్, కార్యదర్శి చిన్నతనం చిన్నప్ప, గుర్రం వేణుగోపాల్, పల్లెం జనార్దన్, కోన సాయి ప్రసాద్, వివిధ పాఠశాలల విద్యార్థులు, వినియోగదారుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.




# జిల్లాల విభజన సాకుతో చిన్న పత్రికలకు అన్యాయం చేయొద్దు.

**- దేవాదాయ శాఖ ప్రకటనలు ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన ఇవ్వాలి.**

**- సత్యసాయి జిల్లా కలెక్టర్‌కు 'చిన్న పత్రికల సంక్షేమ సంఘం' వినతి.**

**జిల్లా బ్యూరో పుట్టపర్తి మార్చి09 (సీమవార్త) :-** జిల్లాల విభజన సాకుతో చిన్న పత్రికలకు దేవాదాయ శాఖ నుంచి అందే ప్రకటనలను నిలిపివేయడం సరికాదని, దీనివల్ల ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వందలాది మంది ఎడిటర్ల మనుగడ ప్రశ్నార్థకమవుతోందని అనంతపురం చిన్న పత్రికల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఓబులంపల్లి రామక్రిష్ణ ఆవేదన వ్యక్తం చేసారు.సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లో నిర్వహించిన 'స్పందన' (గ్రీవెన్స్ డే) కార్యక్రమంలో సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఓబులంపల్లి రామక్రిష్ణ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం నుంచి వచ్చే సాధారణ ప్రకటనలు నిలిచిపోవడంతో చిన్న పత్రికల నిర్వహణ కత్తిమీద సాములా మారిందన్నారు. ఇలాంటి గడ్డు పరిస్థితుల్లో దేవాదాయ శాఖ ద్వారా వివిధ దేవాలయాల బ్రహ్మోత్సవాలు, ఉత్సవాలకు ఇచ్చే ప్రకటనలను కూడా నిలిపివేస్తే పత్రికలను మూసివేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కదిరి శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వంటి ప్రముఖ ఆలయాల ప్రకటనలు ఉమ్మడి జిల్లాలోని అన్ని చిన్న పత్రికలకు అందేవి. కానీ ప్రస్తుతం అధికారులు కేవలం శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని పత్రికలకే ప్రాధాన్యత ఇస్తున్నారని, ఇది సరికాదని పేర్కొన్నారు. భౌగోళికంగా జిల్లాలు విడిపోయినప్పటికీ, భక్తులు మరియు పాఠకులు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తరించి ఉన్నారని ఆయన గుర్తు చేశారు. "ఇదే ధోరణి కొనసాగితే అనంతపురం జిల్లా పరిధిలోని కసాపురం, గూగుడు, పంపానూరు, పెన్నహోబిలం, గవిమఠం వంటి పుణ్యక్షేత్రాల ప్రకటనలను శ్రీ సత్యసాయి జిల్లా పత్రికలు కోల్పోయే ప్రమాదం ఉంది" అని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కూడా ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన ప్రకటనలు ఇచ్చే వెసులుబాటు ఉందని, చిన్న పత్రికల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని దేవాదాయ శాఖ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్‌ను కోరారు. చిన్న పత్రికల సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్, ఈ విషయంపై సానుకూలంగా స్పందించారని రామక్రిష్ణ తెలిపారు. తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి, చిన్న పత్రికల మనుగడకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు.



# ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ల ద్వారా త్రాగునీరు అందించండి

**అమరాపురం మార్చి 9 సీమవార్త:** అమరాపురం మండల పరిధిలోని హాలుకూరు గ్రామంలో 2015 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎన్టీఆర్ సృజల స్రవంతి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఫ్లోరైడ్ రహిత స్వచ్ఛమైన త్రాగు నీటిని అందించాలనే ఉద్దేశంతో ఆనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతంలో కూడా శుద్ధమైన తాగునీటిని ప్రజలకుఅందించాలనే దృఢ సంకల్పంతో ప్రారంభిస్తే గత వైకాపా ప్రభుత్వంలో ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ ను పూర్తిగా విస్మరించి శుద్ధమైన తాగునీటికి సంబంధించిన నిధులు విడుదల కాకపోవడంతో అప్పటినుండి నేటిదాకా ఎన్టీఆర్ సృజల స్రవంతి వాటర్ ప్లాంట్ లు నిలిచిపోయి నిరుపయోగంగా మారాయి. గతంలో అనేకసార్లు దీనిపై అధికారులకు విన్నవించిన ఫలితం లేదని ప్రజలు

హాలుకూరు, గౌడనకుంట గ్రామ ప్రజలు తెలియజేశారు. చాలా మంది ఫ్లోరైడ్ నీటి కారణంగా కాళ్లు చేతులు నొప్పులు వస్తున్నాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ లను ప్రారంభించి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని హాలుకూరు,గౌడనకుంట గ్రామ ప్రజలు కూటమి ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. ముఖ్యంగా అధికారుల పర్యవేక్షణ లోపంతో ద్వారా లక్ష రూపాయలు ప్రభుత్వం వెచ్చించి నిర్మించిన వాటర్ ప్లాంట్లు మండలంలో అనేక గ్రామాల్లో దృష్టి బొమ్మల ప్రజలకు దర్శనమిస్తున్నాయి గాని ఇలాంటి ఉపయోగం లేకపోవడం విచారకరం. ఈ ఓ ఆర్ డి ప్రసాద్ మాట్లాడుతూ సత్వరమే గ్రామపంచాయతీకి ప్రభుత్వం నిధులు విడుదల చేసిన తక్షణం మరమ్మతు చేసి శుద్ధ జనాలను ప్రజలకు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాలలో ఎన్టీఆర్ సృజన స్రవంతి వాటర్ ప్లాంట్లను ప్రారంభించి ప్రజలకు ఫ్లోరైడ్ రహిత త్రాగునీటి నిందించాలని ఆయా గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ - రాయపాటి శివ

**ధర్మవరం రూరల్ మార్చి 9 (సీమవార్త):** పట్టణంలోని 37 వ వార్డులో గల శ్రీ భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యాసామాగ్రిలో భాగంగా ప్యాడ్స్, పెన్నులు 36 వ వార్డు టిడిపి ఇన్చార్జ్ రాయలసీమ రాయపాటి శివ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని, పాటలకు టీవీలకు దూరంగా ఉంటూ పరీక్షలను మంచిగా రాసినప్పుడే ఉత్తమ మార్కులు లభిస్తాయని తెలిపారు. అనంతరం హెడ్మాస్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, నున్న కృష్ణ, గుడిపాటి సురేష్ చౌదరి, 30 9వ వార్డు ఇన్చార్జ్ కేత శ్రీనివాసులు, చారుగొండ ప్రకాష్, 35 వార్డు ఇన్చార్జి నారాయణస్వామి, టిడిపి నాయకులు ఇజ్రాయిల్, కరెస్పాండెంట్ జిలకర రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేసిన బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు

**జిల్లా బ్యూరో పుట్టపర్తి మార్చి09 (సీమవార్త) :-**భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ మరియు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జిఎం.శేఖర్ స్వామి ఆదేశాల మేరకు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్తాపురం అనిల్ అధ్యక్షతన పుట్టపర్తి బిజెపి పార్టీ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సోమవారం పుట్టపర్తి మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య మహిళా కార్మికులకు చీరలు అందజేసి,మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళల సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు విద్యా,ఉపాధి, వ్యాపార రంగాలలో ముందుకు వచ్చి స్వయం సమృద్ధిని సాధించాలని పిలుపునిచ్చారు.నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ముందడుగు వేయడం శుభ పరిణామమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ గౌడ్, పుట్టపర్తి పట్టణ అధ్యక్షులు కళ్యాణ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమల ప్రకాష్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి బాలగంగాధర్,జిల్లా కోశాధికారి సురేంద్ర, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ భాస్కర్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ నాయక్, పెనుకొండ మండల అధ్యక్షురాలు మమత, బుక్కపట్నం మండల ప్రధాన కార్యదర్శి విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రినీ ఆకస్మిక తనిఖీ చేసిన విజయవాడ హెల్త్ డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్ రమేష్ నాథ్



**ధర్మవరం రూరల్ మార్చి 9 (సీమవార్త):** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిని విజయవాడ హెల్త్ డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్ రమేష్ నాథ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన ఓపి రిజిస్ట్రేషన్ విభాగం మరియు పలు వార్డులను సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, సదుపాయాలపై పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు.తనిఖీ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన,రోగుల సేవల కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.50 లక్షల వరకు నిధులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆస్పత్రిలో చిన్న చిన్న సమస్యలను పరిష్కరించేందుకు,అవసరమైన ఎమర్జెన్సీ మెడిసిన్స్ కొనుగోలు చేయడానికి ఈ నిధులను ఉపయోగించుకోవచ్చని చెప్పారు. ఆసుపత్రి కమిటీ సభ్యుల ఆమోదంతో ఈ నిధులను వినియోగించవచ్చని వివరించారు.అలాగే ఆసుపత్రిలో అన్ని విధాల స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉన్నారని,ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా ఎక్కువ మంది పేషెంట్లు ప్రభుత్వ ఆసుపత్రికి రావడానికి పాత్రికేయులు కూడా సహకరించాలని కోరారు.ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎవరైనా రోగులను ఇబ్బంది పెట్టినట్లు తమ దృష్టికి వస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇది హెల్త్ మినిస్టర్ సత్య కుమార్ నియోజకవర్గం కావడంతో ప్రజల ఆరోగ్యం మెరుగుపరచడానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తున్నామని తెలిపారు.

## విద్యార్థులకు,పరీక్ష సామాగ్రి పంపిణి....

**తనకల్లు, మర్చి 9 సీమ వార్త న్యూస్...:** శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం బూదిలి శ్రీ శ్రీశైల నిడిమామిడి జగద్గురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవతరగతి విద్యార్థులకు వందేమాతరం టీమ్ కొక్కంటి క్రాస్ వారిచే పరీక్ష సామాగ్రిని అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా వందేమాతరం టీం సభ్యులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తుల్లో ఉన్నతి స్థానానికి చేరుకోవాలంటే విద్య ఒక్కటే మార్గంఅని అన్నారు. విద్యార్థి దశ నుండి సేవాకార్యక్రమాలు అలాటు చేసుకొని, జీవితములో అనేక సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. మంచి క్రమశిక్షణ తో చదివి మంచి మార్కులు సాధించాలన్నారు.పదవ తరగతి లోని విద్యార్థులు అందురు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన అటు పాఠశాలకు, ఇటు కన్న తల్లితండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు. విద్యార్థులకు పరీక్ష లలో తీసుకోవసిన జాగ్రత్తలు అలాగే వారి భవిష్యత్ మార్గనిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వందేమాతరం టీం సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



సీమ వార్త తెలుగు దినపత్రిక

## జిల్లా బి జె పి యువమోర్చా కోశాధికారిగా ఆలదపల్లి జే. రంగనాథ్ నియమకం



**అమరాపురం మార్చి 9 సీమవార్త:** మండల పరిధిలోని ఆలదపల్లి గ్రామానికి చెందిన బిజెపి యువ నాయకుడు జె. రంగనాథ్ ను సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ యువ మోర్చా కోశాధికారిగా ఎంపిక చేసినట్లు జిల్లా భారతీయ జనతా పార్టీ యువ మోర్చా అధ్యక్షుడు బిల్లు కుళ్ళాయప్ప యాదవ్ జాబితాను ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి యువ మోర్చా ట్రెజరర్ ఆలదపల్లి జె. రంగనాథ్ మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకంతో కట్టబెట్టిన జిల్లా బిజెపి యువ మోర్చా కోశాధికారి పదవికి న్యాయం చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా మడకశిర నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. ప్రపంచవ్యాప్తంగా రికార్డు సృష్టించిన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోది చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లడానికి కృషి చేస్తానన్నారు. దేశభద్రత కోసం బిజెపి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను యువతకుఅవగాహన కల్పించడంతోపాటు భవిష్యత్తులో పార్టీ బలోపేతం లక్ష్యంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జిల్లా బిజెపి యువ మోర్చా కమిటీ యందు జిల్లా ట్రెజరర్ గా తనకు అవకాశం కల్పించిన జిల్లా బిజెపి యువ మోర్చా అధ్యక్షుడు బిల్లు కుల్లాయప్ప యాదవ్ కి, రాష్ట్ర బిజెపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి మందలపల్లి బసవరాజ్ ,సత్యసాయి జిల్లా ఓబిసి జనరల్ సెక్రెటరీ చిట్టనడుకు మంజునాథ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్ కి, సీనియర్ బిజెపి నాయకులు ఆగలి ఈర లక్కప్పలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జే రంగనాథ్ జిల్లా బిజెపి యువమోర్చా కోశాధికారిగా ఎంపిక పట్ల అమరాపురం మండల బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## మోడల్ ప్రైమరీ స్కూల్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.....

ఏపి పిఎస్ హెచ్ఎం జిల్లా అధ్యక్షులు పి మహబూబ్ షరీఫ్...



**తనకల్లు మర్చి 9 సీమ వార్త న్యూస్....:** తనకల్లు మండల కేంద్రంలోని మోడల్ ప్రైమరీ పాఠశాల ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఏపి పిఎస్ హెచ్ఎం అసోసియేషన్ శ్రీ సత్య సాయి జిల్లా ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపి పిఎస్ హెచ్ఎం శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు పి మహబూబ్ షరీఫ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని,సమానత్వం,సౌభ్రాతృత్వం కల్పించాలని కొనియాడారు. మహిళలు నూరు శాతం అక్షరాస్యత సాధించాలని అని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా సమాన హక్కులు కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో తనకల్లు మండల విద్యాధికారులు లలితమ్మ గారు, కళ్యాణి గారు, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత హుర్ భాను గారు తమ అమూల్యమైన సందేశాన్ని తెలియచేశారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయుల వెన్ను తట్టి సహాయ సహకారాలు అందిస్తున్న విద్యాశాఖాధికారులు లలితమ్మ, కళ్యాణి గారిని మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత హుర్ భాను గారిని విద్య బోధనలో వినూత్న కార్యక్రమాలతో రాణిస్తున్న ఉపాధ్యాయులు జమీలా,పార్వతి, విజయ లక్ష్మీ, అనిత మరియు మండల విద్యాశాఖాధికారి సిబ్బంది ఖుటతీశీఓు, గౌరమ్మ గారిని ఏపి పిఎస్ హెచ్ఎం శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు పి మహబూబ్ షరీఫ్ ఉపాధ్యక్షులు రవీంద్ర నాయక్, జానకిరామ్ శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది.

## ఆదర్శ విద్యా సంస్థలో .... .అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**గోరంట్ల మార్చి 9 సీమ వార్త:** స్థానిక శ్రీ కృష్ణదేవరాయ జూనియర్ కళాశాల మరియు ఎస్పీవీఎం డిగ్రీ కళాశాలాల్లో ప్రిన్సిపల్ భక్తవత్సలం అధ్యక్షతన ఎన్ఎస్ఎస్పిఓ లు ఆజాద్, బాల మోహన్ పర్యవేక్షణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వక్తలు ప్రసంగిస్తూ ప్రస్తుత తరుణంలో మహిళలు అన్ని రంగాలలో ప్రాధాన్యతను సంతరించుకుని ముందుకు దూసుకెళ్తున్నారు. ప్రభుత్వాలు కూడా మహిళలకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ ఉపాధి ఉద్యోగ రంగాలలోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా 33% రిజర్వేషన్లను కల్పించడం జరిగింది. మహిళలు ఒక తల్లిగా, సోదరిగా, కూతురుగా, భార్యగా కుటుంబ యాజమాన్యరాలుగా కుటుంబ భాద్యతలు తీసుకుని ఒక ఆదర్శ గృహిణిగా సమాజంలో తనకంటూ ఒక ప్రత్యకతను సంతరించుకోవాలని తెలియజేసారు. భారతదేశంలో ఎందరో నారీమణులు ముఖ్యంగా ఇందిరా గాంధీ, సరోజినీ నాయుడు, దుర్గాభాయి దేశముఖ్, జయలలిత ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఉన్నతమైన పదవులను అలంకరించి దేశానికి వన్నె తెచ్చారు, అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని విద్యార్థినులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినులు, అధ్యాపక బృందం కవిత, ధనమ్మ, ఉష, జరీనా తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు భోజన వసతి ఏర్పాటు చేసిన మంత్రి



**సోమందేపల్లి మార్చి 9 సీమ వార్త :**మండల కేంద్రంలో ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరీక్షల నిమిత్తం కోసం విచ్చేస్తున్న గర్భిణీ స్త్రీలకు మంత్రి సవిత గత 7 సంవత్సరాలు 3 నెలలుగా పౌష్టికాహారము మరియు ఉచిత అన్నదాన కార్యక్రమం చేస్తున్నారని తెదేపా నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు గర్భిణీలకు భోజనం వడ్డించారు.

## ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు: జిల్లా ఎస్పీ

**పుట్టపర్తి మార్చి 9 సీమ వార్త.:** ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు చేపట్టాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదుదారులను విచారించిన జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ మీకు న్యాయం చేసే విధంగా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు.సోమవారం పుట్టపర్తిలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రా+=గా) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. ముఖ్యంగా కార్యక్రమానికి వచ్చిన వికలాంగుల వద్దకు జిల్లా ఎస్పీ స్వయంగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి ఈ ఫిర్యాదులకు తక్షణమే న్యాయం చేయాలని ఆదేశించారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన సమస్యలపై త్వరితగతిన స్పందించి నిర్ణీత గడువులోగా చట్టబద్ధమైన పరిష్కారం చూపాలని ఎస్పీ సూచించారు. ప్రజల ఫిర్యాదులను పూర్తిస్థాయిలో విచారించి, మొదటిసారే చట్ట పరిధిలో పరిష్కారం చూపే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీసులు తమ సమస్యలను పరిష్కరిస్తారనే నమ్మకం బాధితులకు కలిగేలా అర్జీల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలని ఎస్పీ తెలిపారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 63, ఫిర్యాదులు అందాయి. కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, ఆర్థిక వివాదాలు ,ఇతర వ్యక్తిగత, సామాజిక సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించి వాటిపై తగిన చర్యలు చేపట్టారు.




ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అంకిత సురాన సీఐలు లక్ష్మీకాంత్ రెడ్డి, బొజ్జప్ప, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి

- బంగారు భవిష్యత్తును నిర్మించుకోండి. ఎస్ ఎఫ్ ఐ.

**పుట్టపర్తి మార్చి 9 సీమ వార్త:** విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, విద్యార్థి దశలో ఇలాంటి చెడు అలవా ట్లకు బానిసై మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోరాదని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పుట్టపర్తి మండల పరిధిలోని బీడుపల్లి సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల లో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకి ప్రముఖ న్యాయవాది సుమలత జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున న్యాయవాది మొండి నరసింహామూర్తి ఐద్వా జిల్లా జిల్లా కార్యదర్శులు షబానా, శ్రావణి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు (డ్రగ్స్) పట్ల యువతకు అవగాహన అవసరం అదేవిధంగా డ్రగ్స్ అనేది వ్యక్తి ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా కుటుంబాన్ని, సమాజాన్ని కూడా



తీవ్రంగా ప్రభావితం చేస్తుందనీ, డ్రగ్స్ మొదట్లో చిన్న అలవాటుగా మొదలవుతాయనీ,కానీ తర్వాత అది వ్యసనంగా మారి మన జీవితాన్ని నాశనం చేస్తుందనీ చదువు, కెరీర్, ఆరోగ్యం అన్నీ ప్రమాదంలో పడతాయనీ, చాలా మంది యువత కేవలం స్నేహితుల ఒత్తిడి లేదా ఆసక్తి వల్ల డ్రగ్స్ వైపు వెళ్లడం చాలా బాధాకరమని, అందులో భాగంగానే ఇటీవల కాలంలో రాష్ట్రంలో గంజాయి మత్తులో యువత అనేక తప్పుడు మార్గాల ద్వారా డబ్బు సంపాదించాలని నేరాలు చేస్తూ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటు న్నారని, మహిళలపై దాడులకు పాల్పడడమే కాకుండా గంజాయి మత్తులో వాహనాలు నడిపే క్రమంలో ప్రమాదానికి గురవడం జరుగుతున్నాయి, ప్రభుత్వాలు గంజాయి మత్తు పదార్థాలు నిషేధించడంలో పూర్తిస్థాయిలో అరికట్ట లేకపోవడం ,తద్వారా ఈ మాదకద్రవ్యాలు చిన్నపాటి విద్యార్థుల దగ్గర నుండి అనేకమంది యువత ప్రజల మధ్య సరఫరా జరుగుతూ పెద్ద వ్యాపారాలుగా కొనసాగుతున్నాయనీ, కావున,మన దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందనీ మన యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి, మంచి మార్గంలో నడవాలని ఆ రకంగా విద్యార్థులు యువత ముందుకు పోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది సాయికుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ శ్యాం ప్రసాద్ చే..... "హెచ్ పి వి టికా" పోస్టర్ల ఆవిష్కరణ.

**పుట్టపర్తి మార్చి 9 సీమ వార్త.:** జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశాల మేరకు హెచ్ పి వి టీకా పోస్టర్లను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ హెచ్ పి వి వ్యాక్సిన్ ముఖ్యముగా 28 ఫిబ్రవరి 2026 తేదీ నాటికి 14 సంవత్సరములు పూర్తి చేసుకున్న అమ్మాయిలకు మాత్రమే ఇవ్వడం జరుగుతుందనీ . ఈ టీకా తీసుకోవడం వలన సదరు బాలికలకు భవిష్యత్తు నందు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్లను నివారించవచ్చునని ఈ టీకా కార్యక్రమమును భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా 28 26వ తేదీన ప్రారంభించడం జరిగినదనీ, ఇందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లాకు మొదటి విడతగా 6390 మోతాదుల్లా టీకా ముందు రావడం జరిగినదనీ ఆ టీకా ముందును జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరం మేరకు పంపిణీ చేయడం జరిగినదనీ, ఈ టీకా కార్యక్రమం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యాధికారుల పరిరక్షణలో నిర్వహించడం జరిగిందని ఈ హెచ్ పి వి టీకా కార్యక్రమం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నే టి నుండి నిర్వహించడం జరుగుతుందనీ కావున 14 సంవత్సరాలు నిండిన బాలిక యొక్క తల్లి తండ్రి లేదా చట్టబద్ధమైన సంరక్షకులు మీ పిల్లలను మీకు దగ్గరలోని ప్రాథమిక కేంద్రమునకు తీసుకొనిపోయి తప్పనిసరిగా ఈ టీకా ముందు వేయించ వలసిందిగా సూచించారు .టీకా వేసిన బిడ్డకు అక్కడికక్కడే ధ్రువీకరణ పత్రము కూడా అందజేయబడునని సూచించారు .ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులైన డీఈఓ కృష్ణప్ప ఐ సి డి ఎస్ పి డి ప్రమీల ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ ఫై రోజా బేగం జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ మధుసూదన్ జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి , జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ నాగేంద్ర నాయక్ , మెప్మా పీడీ నాగరాజు సి హెచ్ ఓ వన్నప్ప పాల్గొన్నారు.




## విద్యకు చేయూత... బంగారు భవిష్యత్తుకు బాట.

...... శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష కిట్ల పంపిణీలి

....కస్తూరిబా విద్యార్థులకు అండగా శ్రీరామ్ ఫౌండేషన్

కరేగౌడ్ మంజునాథ్ గౌడ్, కాలవ భారత్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు.



**రాయదుర్గం మార్చి 9 సీమ వార్త.**

రాయదుర్గం పట్టణంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన సామాగ్రిని సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని శ్రీరామ్ ఫౌండేషన్ అనూష ఆధ్వర్యంలో,శివ ఐకేర్ అప్టికల్ (రాయదుర్గం) శివ సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కరేగౌడ్ మంజునాథ్ గౌడ్, కాలవ భారత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని కష్టపడి చదివితే తప్పకుండా మంచి భవిష్యత్తు సాధిస్తారని అన్నారు. పరీక్షల సమయంలో ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. అలాగే శ్రీరామ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ఫౌండేషన్ కు ఎటువంటి సహాయం చేయడానికైనా ముందుంటామని తెలియజేసారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తాయని, సమాజంలో విద్యాభివృద్ధికి ఇవి దోహదపడతాయని వారు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ఫౌండేషన్ అధ్యక్షురాలు అనూష గారు, పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి, మాజీ పట్టణ అధ్యక్షులు పసుపులేటి నాగరాజు,ప్రధాన కార్యదర్శి అగ్రహారం కిరణ్, 32 వ వార్డు ఇన్చార్జి రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ ధనార్జన, 10వ వార్డ్ ఇంచార్జ్ లోకేశ్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు , సేవాభారత్ వ్యవస్థాపక ట్రస్ట్ అధ్యక్షులు గంగారం గారు,ూంఅట జిల్లా కోశాధికారి అంజి,ూఅఎట నియోజకవర్గ అధ్యక్షుడు కుమార్ ,





శ్రీరామ్ ఫౌండేషన్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ముద్దాయిలు అరెస్ట్ .

**పెనుకొండ మార్చి 9 సీమవార్త.**వివిధ చోరీ కేసులలో పట్టుబడిన ముగ్గురు ముద్దాయిలను సోమవారం అరెస్ట్ చేసినట్లు సీఐ రాఘవన్ విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం బాగేపల్లి తాలుక నల్లపరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉల్లేడ మహేష్,నవీన్ కుమార్ అనే వ్యక్తులను రొద్దం మండలం పెద్దమంతూరు పాత హైస్కూల్ వద్ద ఆదివారం అరెస్ట్ చేసినట్లు తెలిపారు.ఇరువురు రొద్దం మండలం శేషాపురం గ్రామంలోని దేవాలయంలో హుండిని దొంగలించి అందులో ఉన్న వెండి వస్తువులను,అలాగే ధర్మవరం,గోరంట్ల,కనగానపల్లి,సీకే పల్లి పోలీస్ స్టేషన్ ల పరిధిలో పలు ఇళ్ళలో దొంగతనాలు చేసి బంగారు ఆభరణాలు, రెండు మోటారు సైకిళ్ళను దొంగలించారన్నారు.దొంగలించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నామన్నారు.వాటి విలువ సమారు రూ.10లక్షలు ఉంటుందని తెలిపారు. అలాగే అనంతపురానికి చెందిన మరో ముద్దాయి షికారు శీన ఆలియాస్ అర్జున్ ను పెనుకొండ రైల్వేస్టేషన్ వద్ద అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ముద్దాయి పెనుకొండ,సోమందేపల్లి లోని పలు ఇళ్ళలో దొంగతనాలు చేశాడన్నారు.ముద్దాయి నుండి రెండు బంగారు చైన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.ముద్దాయి చోరీ చేసిన ఆభరణాల విలువ రూ.5.50 లక్షలు ఉంటంద ని తెలిపారు.సమావేశంలో ఎస్సైలు వెంకటేశ్వర్లు,రమేష్ బాబు, వీరాంజనేయులు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా బీజేపీ కార్యాలయంలో జనతా వారధి కార్యక్రమం



**పుట్టపర్తి మార్చి 09 సీమ వార్త.:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాలతో శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ సహకారంతో జనతా వారధి జిల్లా కన్వీనర్ తలమర్ల హరికృష్ణ ఆధ్వర్యంలో జనతా వారిది కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి త్రాగునీటి ట్యాంకులు పరిశుభ్రంగా ఉంచాలని వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని కొళాయి పైపులు లోకి డ్రైనేజీ కాలువల నీరు కలిసి వాటి ద్వారా ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని తెలియజేశారు. వీటిపై జిల్లా యంత్రాంగం ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు .ఈ సందర్భంగా జిల్లా డిఆర్ఓ పార్థసారథి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనతా వారిది కో కన్వీనర్ ప్రకాష్ నాయుడు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు డాక్టర్ వేణు జిల్లా కోశాధికారి ముత్యాల సురేంద్రబాబు కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల గంగాధర్ జిల్లా ఐటీ కన్వీనర్ భాస్కర్ పట్టణ అధ్యక్షుడు కళ్యాణ్ , లక్ష్మీ నాయక్, అనిల్ ,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతమైన లక్ష్యంతో ముందుకెళ్లండి.. ఎం ఈ ఓ..

**-సరస్వతి కటాక్షం కోసం పూజలు**



**గాండ్లపెంట, మార్చి 9 సీమవార్త:** పది పరీక్షల్లో విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో పరీక్షలు బాగా రాసి ముందుకెళ్లాల్సిందిగా ఎంఈఓ కృష్ణా నాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులు సరస్వతి దేవి కటాక్షం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా సరస్వతి దేవి చిత్రపటానికి ప్రత్యేక పూలతో అలంకరించి,వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు జరిపారు .అనంతరం విద్యార్థినీ విద్యార్థులు సరస్వతీ దేవి కటాక్షం కోసం కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ కృష్ణ నాయక్ మాట్లాడుతూ ఈనెల 16 నుంచి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థిని విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాయాలన్నారు. విద్యార్థులందరూ కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని,ప్రతి విద్యార్థి మంచి మార్కులు సాధించి మీ పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు .అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ఎంఈఓ చేతుల మీదుగా హాల్ టికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మహేష్, హెచ్ఎం మల్లికార్జున, పలువురు బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కెరియర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమం



**గోరంట్ల మార్చి 9 సీమ వార్త.:**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలసముద్రంలో సోమవారం నాడు ప్రధానోపాధ్యాయులు కుమ్మరసాని రామానుజులు యాదవ్ గారి నేతృత్వంలో పదవ తరగతి, 9వ తరగతి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పదవతరగతి తరువాత ఎంపిక చేసుకోదగ్గ కోర్సులు, వృత్తి విద్య కోర్సులు, ఉద్యోగ అవకాశాలు, వేతనం మొదలగు విషయాలను గురించి నాసిన్ పాలసముద్రం లో ఐఆర్ఎస్ అభ్యసిస్తున్న ట్రైన్ ఆఫీసర్లు హంస శ్రీ, నితిన్, భార్గవ్, ఆయుషి, యుగల్, అనూప్ తివారి, పాఠశాల ఉపాధ్యాయులు, బిట్ కళాశాల సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన పాఠశాల పూర్వ విద్యార్థి శ్రీ సోమలింగారెడ్డి గారు, ఉపాధ్యాయులు రాధా రమణ, విజయలక్ష్మి, ప్రమద, రవీంద్ర, మనోహరాచారి, ఇందిరరమని, సునీత, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులకు భవిష్యత్తులో తీసుకోవాల్సిన కోర్సుల గురించి అవగాహన కల్పించినందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. తమ భవిష్యత్తు దిశా నిర్దేశం కోసం ఇంత మంచి కార్యక్రమం నిర్వహించినందుకు విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు కుమ్మరసాని రామాంజనేయులు యాదవ్ గారికి శాలువ, పూలదండతో సత్కరించడం జరిగింది.

## పదో తరగతి విద్యార్థులకు అట్టలు పెన్నులు పంపిణి.



**అముడగూరు మార్చి 9 సీమ వార్త :** శ్రీ సత్య సాయి జిల్లా ఆమడగూరు మండలంలోని మహమ్మాదాబాద్ లో ఉన్న మస్తాన్ రెడ్డి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదో వతరగతి చదువుతున్న 31 మంది విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు ఉపయోగపడే అట్టలు, పెన్నులు పంపిణి చేసిన ప్రగతి రూరల్ డౌలప్ మెంట్ సొసైటీ అధ్యక్షులు జి రవికుమార్ ఆధ్వర్యంలో పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల ఎస్ఐ గోపాల్ కృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, టైలర్ జయరామ్,పి ఆంజనేయులు, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న స్వీపర్ల సమస్యలను పరిష్కరించాలి.

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అయూబ్ ఖాన్.**



**ధర్మవరం మార్చి 9 సీమ వార్త ;** ధర్మవరం ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన రాష్ట్రఆరోగ్య జాయింట్ కమిషనర్ రమేష్ నాథ్ ను సిఐటుయు జిల్లా ఉపాధ్యక్షుడు అయూబ్ ఖాన్, పట్టణ సిఐటియు నాయకులు జె,వి, రమణ, ఆదినారాయణ, కలిసి స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్నటువంటి స్వీపర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ జీవో కనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, ఉన్నవారికి పనిభారం తగ్గించాలని, జీతాలు పెండింగ్ లేకుండా ప్రతినెలఇవ్వాలని, కనీసవేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని తెలిపారు.అదేవిధంగా ధర్మవరం ప్రాంతంలో చిన్న చిన్న యాక్సిడెంట్ లు ఆత్మహత్యల కేసులులాంటివి వచ్చినప్పుడు ఇక్కడ మెరుగైన వైద్యం అందించలేక వేరే ప్రాంతాలకు రెఫర్ చేయడం జరుగుతున్నదని, ఈ రెఫర్లను సాధ్యమైనంత మేరకు తగ్గించి ఇక్కడే వైద్యం అందేలా అర్హత కలిగిన ఇద్దరు నిపుణులైన డాక్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. స్థానికంగా ఆరోగ్యశాఖ మంత్రి ఇక్కడ ఉన్నప్పటికీ మెరుగైన వైద్యం అందడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి స్వీపర్లు, ఔట్సోర్సింగ్ కార్మికులు పాల్గొన్నారు.

## రెవెన్యూ క్లినిక్ లోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయి.

**ఇంచార్జ్ ఆర్డిఓ రామసుబ్బయ్య.**




**ధర్మవరం మార్చి 9 సీమ వార్త ;**రెవెన్యూ క్లినిక్ లోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ఇన్చార్జ్ ఆర్డిఓ రామసుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో ప్రజా సమస్యల పట్ల వారు స్పందించారు. అనంతరం వారు మాట్లాడుతూ, వివిధ ప్రజా సమస్యలకు సంబంధించి మొత్తం ఐదు వినతి పత్రాలు అందడం జరిగిందని, అందులో ఒకటి విద్యుత్ శాఖకు, మరి నాలుగు వినతి పత్రాలు రెవిన్యూ శాఖకు సంబంధించినవి అని తెలిపారు.

ప్రజల నుండి అందిన ప్రతి వినతిని ప్రాధాన్యతతో పరిగణించి, సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా, సమర్థవంతంగా, వేగవంతంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.స్వీకరించిన వినతులను సంబంధిత శాఖలకు పంపించి, వాటి పరిష్కారంపై పర్యవేక్షణ కొనసాగిస్తామని అధికారులు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ఇలాంటి కార్యక్రమాల ద్వారా తెలియజేసి పరిష్కారం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేదు.

**కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్.**




**ధర్మవరం మార్చి 9 సీమ వార్త ;** ఆర్ డి టి స్వచ్ఛంద సేవా సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేయకుండా ఎన్నో ఇబ్బందులకు గురి చేసిందని, అటువంటి ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడిగే హక్కు కూటమి ప్రభుత్వానికి లేదు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఉమ్మడి అనంతపురం జిల్లాకు తలమానికం పేద ప్రజల గుండెచప్పుడు అయిన ఆర్ డి టి విస్మరిస్తున్న బిజెపి ప్రభుత్వం, ఇక్కడ ఉన్న నాయకులు ఎమ్మెల్యేలు మంత్రులు చొరవ తీసుకొని ఆర్డిటిని కాపాడవలసిన బాధ్యత ఎంతైనా ఉందని వారు స్పష్టం చేశారు. ధర్మవరం ఎమ్మెల్యే, మంత్రి సత్య కుమార్ యాదవ్ ఈ విషయం పట్టించుకోవడంలేదని, ఇది చాలా బాధాకరమని వారు తెలిపారు. పార్టీకి విషయంలో సక్రమమైన నిర్ణయాన్ని తీసుకోలేని పక్షంలో ప్రజా ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని తెలిపారు. ఆర్డిటి పరిరక్షణకు ధర్మవరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో భాగంగా లక్ష పోస్టల్ కార్డులను రాష్ట్రపతి కు పంపి జన చైతన్యంతో ఆర్డిటిని కాపాడుకుంటామని వారు తెలిపారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి పేద ప్రజలకు అండగా నిలవాలని వారు తెలిపారు.

## ఎస్ ఎస్ సి పరీక్షలకు సర్వం సిద్ధం



**ఆమడగూరు మార్చు 9 సీమ వార్త :**ఆమడగూరు మండల కేంద్రంలో ఎమ్మార్సీలో ఎంఈఓ జిలాన్ భాష మాట్లాడుతూ ఆమడగూరు మండల వ్యాప్తంగా 8 స్కూల్ కి గాను మండల కేంద్రమైన జడ్.పి.హెచ్ హై స్కూల్లో ఈనెల 16వ తేదీన పరీక్షలు జరుగుతాయి ఆరు జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఒక మోడల్ స్కూల్ ఒక కస్తూర్బా స్కూల్ 8 స్కూలుకు గాను 220 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్టు ఎంఈఓ జిలాన్ భాష తెలిపారు అదేవిధంగా పరీక్షలు విద్యాశాఖ డిపార్ట్మెంట్ ఆఫీసర్ తశ్రీనివాసులు సుధాకర పరీక్ష కేంద్రాన్ని పరిశీలన చేస్తారు. పరీక్ష సమయం ఉదయం 9 గంటల నుంచి 12:45 వరకు ఉంటుందన్నారు. అదేవిధంగా పరీక్ష రాసే విద్యార్థులకు నీటి సదుపాయం సదుపాయం పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎంఈఓ జిలాన్ భాష తెలిపారు.

## ఎన్.పి.కుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్. పి. వి వ్యాక్సిన్ అందుబాటులోకి.........



**నంబులపూలకుంట మార్చి 09 (సీమ వార్త):**నంబులపూలకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో హెచ్. పి.వి వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు ఆనంద వర్ధన్ తెలిపారు. ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 58 డోసులు హెచ్.పి.వి వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నాయి అని ఆయన పేర్కొన్నారు.ఈ వ్యాక్సిన్‌ను 14 సంవత్సరాలు పూర్తిచేసుకున్న మరియు 15 సంవత్సరాలు పూర్తి కాకముందు ఉన్న బాలికలకు ఇవ్వబడుతుందని తెలిపారు.ఈ టీకాను నేడు నుండి ప్రతి రోజూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇవ్వబడుతుంది. టీకా తల్లిదండ్రుల సమక్షంలో వారికి మాత్రమే ఇవ్వబడుతుందని.ఈ కార్యక్రమం వైద్య సిబ్బంది పర్యవేక్షణలో నిర్వహించబడుతుంది. అర్హత కలిగిన బాలికలు తమ తల్లిదండ్రులతో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి హెచ్.పి.వి టీకాను పొందవచ్చు అని డాక్టర్ ఆనంద వర్ధన్ తెలిపారు.

## వాహన తనిఖీలు చేపట్టిన ఎస్ఐ



**సోమందేపల్లి మార్చి 9 సీమ వార్త:** పుట్టపర్తి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్ఐ రమేష్ బాబు హిందూపురం రోడ్డులో సోమవారం వాహన తనిఖీలు చేపట్టారు. ప్రమాదాల నివారణలో భాగంగా హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతను ద్విచక్ర వాహనాల డ్రైవర్లను ఆపి వాళ్లకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడాలని చెప్పి లేని వారికి హెల్మెట్ కొనుకోమని చెప్పి పంపించారు. ఇకపై ఎవరైనా హెల్మెట్ లేకుండా దొరికినా హెల్మెట్ కొనుక్కొని హెల్మెట్ ధరించి మాత్రమే వెళ్లాలని లేని యెడల ఒక్కొక్కరు రూ “1035 లు అపరాధ రుసుం కట్టిన తర్వాతనే వెళ్లడం జరుగుతుందన్నారు.

## పాత పెన్షన్ సాధన కొరకు మహా సంకల్ప గర్జనను జయప్రదం చేయాలి.

**.... పిలుపునిచ్చిన.. జిల్లా అధ్యక్షులు నీలం అశోక్, కార్యదర్శి హరి ప్రసాద్.**

**గోరంట్ల మార్చి 9 సీమ వార్త.**





ఏపీసిపిఎస్ఈఏ ఆధ్వర్యంలో మే 1 న కార్మిక దినోత్సవం సందర్భంగా కడప నడిబొడ్డున నిర్వహించ తలపెట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీసీపీఎస్ఈఏ సత్యసాయి జిల్లా అధ్యక్షులు నీలం అశోక్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపతి హరి ప్రసాద్ కోరడమైనది. నూతన పెన్షన్ విధానం వర్తించే ఉద్యోగులందరూ ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందనీ, అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సిపిఎస్ ఉద్యోగులందరూ ఏపీసీపీఎస్ఈఏ మండల కార్యవర్గాల్లో భాగస్వామ్యం కావాలని జిల్లాలోని ఉద్యోగులందరినీ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యువత ఎక్కువగా ఉన్న సచివాలయ ఉద్యోగులందరూ మాతృ సంఘాలకు అతీతంగా సిపిఎస్ పై జరిగే పోరుబాటులో కలిసి రావాలని తెలిపారు.కడప నందు జరగబోయే సిపిఎస్ వ్యతిరేక కార్యక్రమానికి ఉద్యోగ ఉపాధ్యాయులందరూ పెద్ద మొత్తంలో హాజరైతే ఉద్యోగులకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వంలో చలనం వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయినా సిపిఎస్ విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.ఉద్యోగులలో చలనం లేకపోతే ఏ ప్రభుత్వం వచ్చినా ఉద్యోగుల విషయంలో నిర్లక్ష్యం వహించే ఆస్కారం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి 1న విశాఖ సాగర తీరంలో జరిగిన సాగర ఘోష కార్యక్రమం విజయవంతం అయిన తర్వాత కడప నందు నిర్వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద మొత్తంలో ఉపాధ్యాయ ఉద్యోగులందరూ తరలివస్తారని , ఈరోజు నుండే ఉమ్మడి అనంతపురం మరియు సత్యసాయి జిల్లాల ఉద్యోగులు సన్నద్ధం కావాలని తెలియజేశారు.

## ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం.... యుటిఎఫ్ పిలుపు



**గాండ్లపెంట మార్చు 9 సీమ వార్త...:** ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం అదే విధంగా ఊరి బడిని కాపాడుకుందాం అంటూ తల్లిదండ్రులకు ఇవ్వవలసిన కరపత్రాలను మండల యుటిఎఫ్ అధ్యక్షుడు రమణా నాయక్ ఆధ్వర్యంలో మరియు మండల విద్యాశాఖ అధికారి కృష్ణా నాయక్ అధ్యక్షతన కరపత్రాలను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మండలంలోని పలు వీధులలో కి వెళ్లి మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే కలిగే ప్రయోజనాలు గురించి, మరియు సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు తెలియజేసి ప్రభుత్వ పాఠశాలలోనే మీ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరినారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, రాష్ట్ర కౌన్సిలర్ తాహిర్ వలి, ప్రధానోపాధ్యాయుడు చిన్నప్పయ్య, ఉపాధ్యాయులు పామిడి ముంతాజ్, శివ శంకర్ రెడ్డి, హలీమా, మాధవి లత, ఎం ఐ ఎస్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు దాతృత్వం

**సొంత డబ్బులతో చెప్పుల షాపు ఏర్పాటు ఆనందం వ్యక్తం చేస్తున్న షాపు యజమాని**



**మడకశిర మార్చి 9 సీమ వార్త:** పట్టణంలోని రోడ్డుపై చెప్పులు కుట్టుకునే రామాంజి అనే వ్యక్తికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తన సొంత డబ్బులతో రెండు లక్షల రూపాయలతో నూతనంగా చెప్పుల షాపు ఏర్పాటు కు ఆర్థిక సహాయం అందించారు. సోమవారం చెప్పుల షాపు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినటిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు. ఈ సందర్భంగా షాపు యజమాని రామాంజనేయులు మాట్లాడుతూ నేను రోడ్డుపై చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తుండేవాడిని ఓసారి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అటుగా వచ్చి నా విషయాలను అడిగి నా కష్టాలను తెలియజేయగా వెంటనే నాకు ఈ ఆర్థిక సహాయం అందించి కృషి చేయడం జరిగిందన్నారు. తన జీవితాంతం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు రుణపడి ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుంచితి ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, క్లస్టర్ ఇంచార్జ్ మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప, టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కేఎన్ పల్లి సురేష్, రొళ్ల కోక్లెస్టర్ మారుతి ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ మంజునాథ్, కన్వీనర్లు నాగరాజు, ఈరన్న, లక్ష్మీ నర్సప్ప, తిప్పే స్వామి, నాగరాజు, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి , కుమారస్వామి, మదన కుంటప్ప, తదితరులు పాల్గొన్నారు.

## నాట్య మయూరి రామ లాలిత్యకు కలెక్టర్, అడిషనల్ ఎస్పీ అభినందన.



**ధర్మవరం మార్చి 9 సీమ వార్త ;** శ్రీ సత్య సాయి జిల్లాలోని పుట్టపర్తిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ధర్మవరం పట్టణానికి చెందిన నాట్య గురువు బాబు బాలాజీ, కుమార్తె రామ లాలీత్య ప్రదర్శించిన నాట్యమును తిలకించిన కలెక్టర్ తో పాటు అడిషనల్ ఎస్పీ తమ అభినందనలను తెలియజేస్తూ రామ లారీత్యాకు ఉత్తమ అవార్డును పంపిణీ చేశారు. తదుపరి బాబు బాలాజీని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గురువు బాబు బాలాజీ మాట్లాడుతూ, ఇటువంటి అవకాశం మాకు కల్పించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేస్తూ, మా కుమార్తె రామ లాలిత్య మా పెద్దల వారసత్వాన్ని బాల్యం నుండే పునికి పుచ్చుకొని తన వద్ద తన మూడవ ఏట నుండి నాట్యం అభ్యసించి కాలికి గజ్జలు కట్టి నాట్య ప్రదర్శన ఇవ్వడం ప్రారంభించిందని నాట్యం చదువుకు ఎటువంటి అవరోధం కాదని నిరూపించి పదవ తరగతిలోనూ ఇంటర్ బీటెక్ ఎంటెక్ లో సైతం మంచి మార్కులను సాధించి ఇటు నాట్య రంగంలోనూ అటు చదువులోనూ దూసుకుపోతూ భరతనాట్యం కూచిపూడి శాస్త్రీయ సంగీతంతో పాటు యాక్టింగ్ కొరియోగ్రఫీ డైరెక్షన్ ఎడిటింగ్ మొదలైన ఎన్నో రంగాలలో తన అద్భుత ప్రతిభను కనబరుస్తూ మేము స్థాపించిన శ్రీ లలిత నాట్య కళానికేతన్ సంస్థను అభివృద్ధి దిశలో తీసుకువెళుతూ దేశ విదేశీయులకు కూడా ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ ద్వారా మారుతి గురువుగా నాట్యం నేర్పుతూ యూట్యూబ్ ఛానల్ నెలకొల్పి అందులో తన సోదరితో కలిసి షార్ట్ ఫిలిమ్స్ తో త్రిపాత్రాభినయం చేసి ప్రజల మనలను అందుకొని ఉత్తమ హీరోయిన్ గా ఉత్తమ దర్శకరాలుగా ఉత్తమ కొరియోగ్రాఫర్ గా అవార్డులు అందుకొని, రెండుసార్లు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో తన పేరు నమోదు చేసుకున్నదని ఇతర రాష్ట్రాలలో కూడా నాట్య ప్రదర్శనలు ఇచ్చి పలువురి ప్రశంసలు అందుకున్నదని తెలిపారు .

## ఐజెయు జిల్లా అధ్యక్షుడిగా రమేష్ ఎరగుడి ఎన్ నియామకం: రాష్ట్ర అధ్యక్షురాలు జానకి మోహన్



**బళ్లారి, మార్చి 9 సీమ వార్త:** దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన జర్నలిస్ట్ అసోసియేషన్, ఇండియన్ నేషనల్ జర్నలిస్ట్ యూనియన్ బళ్లారి జిల్లా అధ్యక్షుడిగా "ఆదర్శ్య రిపోర్ట్" వారపత్రిక ఎడిటర్ రమేష్ ఎన్ ఎరగుడి నియమితులయ్యారని రాష్ట్ర అధ్యక్షురాలు జానకి మోహన్ తెలిపారు.నగరంలోని పత్రికా భవన్‌లో విలేకరుల సమావేశం లో మాట్లాడిన ఆమె 1990లో కేంద్ర కార్మిక శాఖలో నమోదు చేసుకున్న మా ఐజెయు సంస్థ జాతీయ స్థాయి సంస్థ అని, 24 రాష్ట్రాల్లో దాని యూనిట్లను కలిగి ఉందని ఆయన అన్నారు. ఈ సంస్థలో దాదాపు 40 వేల మంది సభ్యులు ఉన్నారు. అదేవిధంగా, దక్షిణ భారతదేశంలో 18 యూనిట్లు ఉన్నాయి. నేడు, బళ్లారి జిల్లా యూనిట్ కూడా ప్రారంభించబడింది మరియు సంస్థ యొక్క బళ్లారి జిల్లా యూనిట్ అధ్యక్షుడిగా రమేష్ ఎన్ ఎరగుడి నియమితులయ్యారు. ఇటీవల, నగరంలోని కొంతమంది తమ సంస్థను మా ఎంపిక సంస్థతో సమలేఖనం చేసి ప్రచారం పొందుతున్నారు. ఆ సంస్థతో మాకు ఎటువంటి సంబంధం లేదు. ఎరగుడి అధ్యక్షతన ఉన్న జర్నలిస్టుల సంఘం ఐజెయు రమేష్ ఎన్ మాత్రమే అధికారిక సంస్థ. మా సంస్థ పేరును ఉపయోగించి ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే లేదా మా సంఘం పేరును దుర్వినియోగం చేస్తే, వారిపై ఫిర్యాదు చేసి కేసు నమోదు చేస్తామని ఆయన అన్నారు. మా జాతీయ అధ్యక్షుడి సూచనల మేరకు ఈ వివరణ ఇవ్వడానికి మేము ఈ రోజు బళ్లారికి వచ్చామని కూడా ఆమె చెప్పారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజన్ కుమార్, మునిస్వామి గౌడ కృష్ణమూర్తి, రవి నెట్టకల్లప్ప, కృష్ణ మోహన్,.ఈ విలేకరుల సమావేశంలో నగర జర్నలిస్టులు ధనరాజ్, మల్లికార్జున హరివన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ద్రోహి జగన్..!!

-మొదటిపేజీ తరువాయి

ఆయన హయాంలో జరిగిన విధ్వంసం, ఘోరాలపై ఆనాడే గవర్నర్ కు ఒక పుస్తక రూపంలో అందజేశామని గుర్తు చేశారు. అయిదేళ్లలో బస్సు ఛార్జీలు పెంచి ప్రజలపై జగన్ భారం పెంచితే, తమ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి వెన్నదున్నుగా నిలిచిందన్నారు. జగన్ మహిళా ద్రోహి అని మంత్రి సవిత విరుచుకుపడ్డారు.

ఆ హక్కు జగన్ కు లేదు...

అయిదేళ్ల పాలనలో దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా జగన్, ఆయన బ్యాచ్ కాలం గడిపిందని మంత్రి సవిత మండిపడ్డారు. రాయలసీమ ప్రాజెక్టుల గురించి మాట్లాడే హక్కు జగన్ కు లేదని స్పష్టంచేశారు. అయిదేళ్లలో రాయలసీమలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు కట్టారా... చెరువులను నీటితో నింపారా..? అని ప్రశ్నించారు. రాయలసీమను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. రాయలసీమను హార్టీ కల్చర్ హబ్, పారిశ్రామిక హబ్ గా అభివృద్ధి చేస్తున్నారన్నారు. స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తుండడంతో ఉపాధి కోసం వలసలు పోకుండా, తమ కళ్లెదుటే బిడ్డలు ఉద్యోగాలు చేసుకోవడ చూసి, రాయలసీమ ప్రాంత తల్లులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి జగన్ ఓర్వలేకపోతున్నారని, డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. వైసీపీని ప్రజలెప్పుడో డైవర్షన్ చేశారని, వారి మాటలను ఎవరూ పట్టించుకోవడం లేదని మంత్రి సవిత తెలిపారు.

# ధర్మవరం రామ్ నగర్ లో హెచ్‌పీవీ టీకాల కార్యక్రమం.

- హెచ్‌పీవీ టీకాల కార్యక్రమంలో పాల్గొన్న హరీష్ బాబు.
- రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలి.
- బాలికల భవిష్యత్ ఆరోగ్య భద్రతకు హెచ్‌పీవీ టీకాలు కీలకం.
- మంత్రి నియోజక వర్గ ఇన్చార్జి హరీష్ బాబు.



**ధర్మవరం, మార్చి 09, సీమ వార్త :** రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు సోమవారం ధర్మవరం పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతంలో హెచ్‌పీవీ టీకాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పాల్గొని టీకాల ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలికల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు హెచ్‌పీవీ టీకాలు వేయడం ద్వారా భవిష్యత్తులో సంభవించే గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ముందుగానే నివారించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ ఆరోగ్య కార్యక్రమం ద్వారా బాలికలకు రక్షణ కల్పించడం మాత్రమే కాకుండా, సమాజంలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. ముఖ్యంగా బాలికల భవిష్యత్ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ టీకా కార్యక్రమాన్ని అమలు చేస్తోందని వివరించారు. కార్యక్రమాన్ని పరిశీలించిన అనంతరం హరీష్ బాబు అక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది మరియు ఆరోగ్య కార్యకర్తలతో మాట్లాడి టీకాల ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నదా అనే అంశంపై వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమం మరింత సమర్థవంతంగా జరిగేలా అవసరమైన సూచనలు కూడా చేశారు. అలాగే తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, తమ పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలు మరియు టీకా కార్యక్రమాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలకు ప్రజలు సహకరించడం ద్వారా సమాజం ఆరోగ్యవంతంగా మారుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, యుపి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక, ఆరోగ్య సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బళ్లారి హాస్టల్ లో విద్యార్థి హత్య కేసు: పరారీలో ఉన్న బాలుడి అరెస్ట్





**బళ్లారి, మార్చి 9 సీమ వార్త:** నగరంలోని ఒక ప్రైవేట్ విద్యా సంస్థ హాస్టల్‌లో విద్యార్థులపై తోటి విద్యార్థి జరిపిన దారుణ దాడిలో ఒక విద్యార్థి మృతి చెందగా ఐదుగురు విద్యార్థులు గాయపడిన ఘటన నగరంలో కలకలం రేపింది. శనివారం రాత్రి నగర శివారులోని గురుకుల పాఠశాలలో ఈ ఘటన శనివారం రాత్రి 10 గంటల సమయంలో జరిగింది. పాఠశాల ప్రాంగణంలో ఉన్న హాస్టల్ భవనంలో విద్యార్థులు నిద్రకు ఉపక్రమించిన సమయంలో ఓ విద్యార్థి మంచానికి సంబంధించిన ఇనుప రాడ్ తో విద్యార్థులపై దాడికి తెగబడినట్లు తెలిసింది. ఈ ఘటనలో ఓ విద్యార్థి తలకు తీవ్ర గాయమై రక్తస్రావం బాగా హాస్టల్ సిబ్బంది ఆసుపత్రికి చికిత్సకోసం చేర్చగా కోలుకోకపోగా మృతి చెందినట్లు వైద్యులు పోలీసులకు తెలిపారు. విద్యార్థులపై తోటి విద్యార్థి ఎందుకు దాడికి పాల్పడింది తెలియాల్సి ఉంది. విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగిందనే విషయమై స్పష్టత లేదు. దా డికి పాల్పడిన విద్యార్థి అడ్డొచ్చిన విద్యార్థులపై దాడికి దిగడంతో పాటు విద్యార్థుల కేకలు విని స్థలానికి వచ్చిన వార్డెన్ అడ్డుకునే ప్రయత్నం చేయగా వార్డెన్ పై కూడా సదరు విద్యార్థి దాడికి దిగాడు. అనంతరం విద్యార్థి పాఠశాల గేటు దూకి పరారయ్యాడు. నగరంలో సంచలనం రేకెత్తించిన ఈ ఘటన తో పోలీసులు ఉలిక్కిపడ్డారు. ఘటన స్థలానికి జిల్లా ఎస్పీ డా. సుమన్ పన్నేకర్, బళ్లారి జోన్ ఐజిపి డా. హర్షలు సందర్శించి పరిశీలించారు. తమ కుమారుడు మృతి చెందాడని తెలుసుకున్న మృత బాలుడి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పాఠశాల వద్దకు చేరుకుని బోరుమని విలపించడంతో అక్కడున్న వారి కళ్ళల్లో నీళ్లు తిరిగాయి. బ్రూస్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని పరారీలో ఉన్న బాలుడిని సోమవారం నాడు అరెస్టు చేశారు.

సోమవారం సాయంత్రం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఐ జి పి డా. హర్ష ఈ విషయాన్ని ధ్రువీకరించారు. బాల నిందితుడు మైనర్ జువైనల్ హోమ్ కు పోలీసులు తరలించినట్లు అక్కడ బాలుడికి చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులపై దాడికి పాల్పడిన విషయమై బాలుడిని సైకియాట్రిస్ట్ సమక్షంలో పోలీసులు విచారణ జరుపుతారన్నారు..

ఈ సంఘటనపై అన్ని కోణాల నుండి సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని దర్యాప్తు అధికారులకు ఆదేశాలు జారీ చేయబడ్డాయి. అదనంగా, సంఘటన జరిగిన పాఠశాల యాజమాన్యానికి పాఠశాల మరియు హాస్టల్‌ను నిర్వహించడానికి చట్టపరమైన అనుమతి పత్రాలను సమర్పించాలని నోటీసు జారీ చేయబడింది. పాఠశాల చట్టపరమైన అనుమతి పొందిందో లేదో ధృవీకరించడానికి జిల్లా పంచాయతీ సీఈఓకి కూడా ఒక లేఖ రాసినట్లు ఐజిపి హర్ష తెలిపారు.

# ఆడపిల్లలు అదృష్ట లక్ష్ములు..!!







-మొదటిపేజీ తరువాయి

ఆనాడు అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సగం కల్పించారని, మహిళా యూనివర్శిటీని ఏర్పాటు చేసి మహిళ విద్యకు ప్రాముఖ్యతనిచ్చారని అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు...మహిళలకు అన్నింటా ప్రాధాన్యమిస్తున్నారన్నారు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి, మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం తీసుకొచ్చారన్నారు. దీపం 1, దీపం 2, దీపం 3 పథకాలకు రూపకల్పన చేసిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. మహిళల పేరు మీద పట్టాలు, ఇళ్ల నిర్మాణాలు కూడా సీఎం చంద్రబాబే ముందుగా చేపట్టారన్నారు. తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు రూపకల్పన చేసిన ఘనత కూడా సీఎం చంద్రబాబుదేనని, మహిళా పక్షపాతి ఆయనని మంత్రి సవిత కొనియాడారు.

**అంగన్వాడీలకు భరోసా...**

అంగన్వాడీ సిబ్బంది దేవతామూర్తులని మంత్రి సవిత కొనియాడారు. తల్లి, అత్తలకంటే ఉత్తమంగా గర్భిణులకు, బాలింతలకు సేవ చేస్తున్నారని అభినందించారు. అంగన్వాడీ కార్యకర్తల సమస్యలపై సీఎం చంద్రబాబుకు స్పష్టమైన అవగాహన ఉందన్నారు. వారి కోర్కెల సాధనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వారి సమస్యలను ఒక్కొక్కటిగా సీఎం చంద్రబాబు పరిష్కరిస్తూ వస్తున్నారని మంత్రి సవిత భరోసా ఇచ్చారు.

**కుప్పం కంటే మడకశిరకు చంద్రబాబు ప్రాధాన్యం**

సీఎం చంద్రబాబునాయుడుకు తన సొంత నియోజక వర్గం కుప్పం కంటే మడకశిర నియోజకవర్గమంటే ఎక్కువ మక్కువని మంత్రి సవిత తెలిపారు. అందుకే, మరకశిర అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ఇండియన్ డిజైన్స్ గార్మెంట్స్ పరిశ్రమతో రెండు వేల మందికి పైగా మహిళలకు ఉపాధి కల్పిస్తున్నామన్నారు. మడకశిరను ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేశారన్నారు. మడకశిరకు రూ.254కోట్లతో సాగునీరు అందించనున్నామన్నారు. అనంతరం పలువురు మహిళా ఉద్యోగులను మంత్రి సవిత, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి సత్కరించారు. అంతకుముందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి సవిత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు డ్వాక్రా సంఘాల మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు, స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.